పరిష్కారం

ప్రతాపగిరి సుబ్రహ్మణ్యం

అర్ధరాత్రి—

నల్లని తారు రోడ్డుపై ... అంతకన్నా నల్లని 'అంబాసిడర్' కారు ఏభై మైళ్ల వేగముతో పరుగెడుతూంది.

కారులోని 'మధు' .... స్టీరింగ్‌పై నున్న చేతిని కొద్దిగా....సడలించి టైమ్ చూసుకున్నాడు ! పన్నెండు కింకో పది నిముషాలుంది. కారు విండోలోంచి బయటకు చూస్తూ .... ఆక్సిలేటర్‌పై వొత్తిడిని.... కొద్దిగా తగ్గించాడు.

బయట వాతావరణం .... భీభత్సంగా తోచింది ! ఉరుములూ, మెరుపులతో జోరుగా కురుస్తున్న వర్షం....చెవులు చిల్లులుపడేలా హోరుమనే గాలి .... మబ్బుల చాటున గ్రుడ్డిలో మెల్లలా వెలిగే చంద్రుడూ! కొద్ది పాటి చలీ, యివన్నీ మధును చిరాకుపరచాయి. ఎడంచేత్తో సీటుపై ప్రక్కనే ఉన్న సిగరెట్ టిన్నునూ, లైటర్‌నూ అందుకొన్నాడు.

గుప్పుమని రింగులు రింగులుగా పొగ వదుల్తూ .... ఆలోచనల్లో పడిపోయాడు! కారు స్పీడు....మరింత....తగ్గింది....!

తను యీరోజు....యిలాటి ప్రయాణం చేయవలసుంటుందని అనుకోలేదు ...! ఆకస్మికంగా, వూహించని కారణంగా.... యీ ప్రయాణం తటస్థించింది. తన ప్రాణ మిత్రుడు 'రామం' పెళ్లికి 'విజయవాడ' వెళ్తున్నాడు. వాడసలు పెళ్లి చేసుకొని స్థిరపడతాడని తన కసలు నమ్మక ముండేది కాదు. కాలేజి జీవితమంతా సినిమాలూ, నాటకాలూ అంటూ చెడతిరుగుతూ— కళ, నటన....సౌందర్యారాధన అంటూ.... ఉన్న ఆస్తిని....హారతి కర్పూరంలా కరిగిస్తూ గడిపిన ఘనుడు. ఆ కళ చుట్టూ ప్రదక్షిణం చేస్తూ..... దానికే అంకితమై పోతాడనుకున్న తన అంచనా తప్పని తేలింది. ఏమో ? వాడి ఆశయాలనూ, ఆంతర్యాలనూ సఫలంచేసే అర్థాంగినే ఎన్నుకొన్నాడేమో ?...! వాడి ... హితైషిగా తను కోరేది అంతే ! ఏది ఏమైనా. 'లక్ష్మీ పుత్రుడు'—గనుక వాడి కోర్కెల్ని కొంత వరకూ సఫలం చేసుకో గలిగాడు.

'మరి తను ?'

తన ఆలోచనల్ని ఎవరైనా పసిగడ్తున్నారేమోనని వోమారు కార్లో నలుమూలలకీ దృష్టి సారించాడు. తను తప్ప మరెవ్వరూ లేరు ! అతడి పెదాలపై వో చిరునవ్వు వెలసి అంతరించింది.

కారు మెల్లిగా 20 మైళ్ల వేగంలో పరుగెడుతూంది. బయట వాతావరణం మరింత తీవ్రరూపం దాల్చింది. ఒక చేత్తో విండో స్లయిడును కొద్దిగా పైకెత్తి కాలుతున్న సిగరెట్టును బయటకు గిరవాటేశాడు.

మళ్లీ అతడి మస్తిష్కం దేన్నో వెతుక్కో సాగింది.

అవును— తనూ యీనాడు లక్ష్మీ పుత్రుడే కాదు ! లక్ష్మీవల్లభుడు.

తననూ, తన యీనాటి జీవితాన్నీ చూచిన ఎవరైనా తను రెండు సంవత్సరాల క్రితపు మధునే నంటే నమ్మలేరు తప్పు వీరిది కాదు. కాలానిది. మానవుల్నీ, వారి వారి జీవిత గమనాల్నీ మార్చగలిగేది కాలమొక్కటే !

రెండు సంవత్సరాల క్రితం తనూ, తన స్థితి హీనాతిహీనం. తనకు మిగిలిందీ తనవని చెప్పుకోదగ్గవీ యీ ప్రపంచంలో మూడే వస్తువులు. మొదటిది తన తల్లి .... వృద్ధురాలు. రెండవది. మారుమూల ఒక పల్లెలో విలువలేని వో యిల్లూ. మూడవది. ఉదర పోషణానికైనా పనికిరాని బి. ఏ. పట్టా ! ఇవి మూడూ తన జీవితంలో నిరాశనూ, నిస్పృహనూ కలిగించాయి. బాధను రగిలించాయి.

వీటన్నిటికి కారణం గతించిన తన 'తండ్రి' అని పొరబడేవాడు. హుం ! ఏభై ఏళ్ల బ్రతుకులో బడిపంతులుగా కష్టాల్నే చవిచూస్తూ సుఖాలకు బహు దూరంగా గడిపాడు తన తండ్రి ! తన సంతతి...కూతురూ

కొడుకూ సుఖాన్నీ భవిష్యత్తునే కోరాడు. తన ఆఖరి రక్తబిందువు కూడా తమ శ్రేయస్సుకే వెచ్చించాడు.

కానీ యిక్కడా అతడికి వోటమే ఎదురైంది.

అతి గారాబంతో పెంచిన ప్రథమ సంతానం తన ప్రియాతిప్రియమైన అక్కయ్య సుధ వివాహం అయిదువేల కట్నంతో, తమ అంతస్తుకూ, అర్హతకూ జతకూడే వరుడితో జరిపించారు.

వారి దాంపత్యం మూడుపూవులూ ఆరు కాయలై సుఖాలే వసంతాల్ని చూసింది. వారి సుఖ సంతోషాల్ని చూచైనా అంత కష్టాల్లోనూ తను కొద్దిపాటి ఉపశమనాన్ని పొందుతూ శ్రద్ధగా కాలేజీలో చదివేవాడు.

వారి దాంపత్యానికి విఘ్నంగా ముద్దులొలికే సంవత్సరపు పాపాయి నిత్యమూ తన వెళ్ళల్లో కదులాడేవాడు.

విధి—వక్రించింది.

తన అక్కయ్య జీవితం అంధకార బంధురమైంది. అక్కయ్యకు టి. బి. సోకింది. బావగారు చేయవలసిన ప్రయత్నాలన్నీ చేసారు. కానీ, నేలనూ, లక్ష్మీ కోరే ఆ వ్యాధినుండి అక్కయ్యను కాపాడుకోలేకపోయాడు. తనుగానీ, తండ్రి గానీ అక్కయ్యకు ఏవిధంగానూ సహాయపడలేకపోయారు. కారణం! కేవలం ఆర్థిక లోపం. అలాగే అక్కయ్య సందనవనంలాంటి జీవితం నల్లరాళ్ళ శిధిలాల గూడు గాల్చింది. విధి కబంధ క్రూర హస్తాల్లో శాశ్వతంగా విశ్రాంతి తీసుకుంది. తమ చేజేతులా అక్కయ్యను మృత్యుదేవత కర్పించారు. ఇలా సాగుతున్న మను ఆలోచనలకు రోడ్డుపై ఎదురుగా వస్తున్న ఏదో వాహనం లైట్లు ఫుల్ స్ట్రాపు వేసాయి.

మరో నిముషంలో సర్రుమని ఒక లారీ కారును క్రాసు చేస్తూ వెళ్ళిపోయింది. లారీకి పైడిస్తూ కదలిన కుదుపుకి అంతవరకూ అతడి కనుకొలకుల్లో నిలచిన కన్నీటిబిందువులు చేరి టప్ టప్ మంటూ స్టీరింగ్‌పై నున్న చేతిపై వేడిగా రాలాయి.

ఒక్క క్షణం మదు తృళ్ళిపడ్డాడు. అంతలో అతడి నెదాలపై చిరునవ్వు యథాస్థానాన్ని పొందింది.

తిరిగి టైం చూచుకొన్నాడు. ఒంటిగంట కావస్తోంది.

బయట ప్రకృతి కన్న కొద్దిగా శాంతించి

పరిష్కారం

నట్లుంది. నీలాకాశంలో నెలరేడు ప్రశాంతంగా పరుగులిడుతున్నాడు. వర్షం జల్లు జల్లుగా కురుస్తోంది. చలి తగ్గుముఖం పడుతోంది.

మదు మళ్ళీ ఒక సిగరెట్ వెలిగించాడు.

తన జీవిత పుటల్ని నెమరు వేసికోవటం అతడికి ఆనందాన్నిస్తుందో, వ్యధనే కలిగిస్తుందో వూహించటం కష్టం.

తిరిగి గత స్మృతుల్లోకి జేరిపోయాడు. అలా అక్కయ్య జీవితకుసుమాన్ని నిర్దాక్షిణ్యంగా నేలరాచిన విధి అంతటితో తృప్తి జెందలేకపోయింది.

తన బి. ఏ. ఫైనలియర్‌లో మరో పది సంవత్సరాలు జీవించగలిగే తన తండ్రినీ బలిగొంది. తనకున్న ఆ ఒక్క ఆశ్రయాన్నీ లాక్కొని నిరాశ్రయుణ్ణిగావించింది. జీవితంలో యిన్ని దెబ్బల్ని వోర్పుతో అంత వరకూ సహించి, వోర్పూ వోదార్పూ నశించి, మృత్యుదేవత నాహ్వానిస్తూ శోకమూర్తియైన తన తల్లీ తనూ మిగిలారు—జీవితపు బాటపై నిరాధారంగా.

ఎలాగో తను బి. ఏ. పూర్తిచేసి పట్టా పుచ్చుకున్నాడు. ఆ తరుణంలో కూడా తనే విధంగానూ సంతోషించలేకపోయాడు.

తన ఆనందానుభూతులకు కారకులయ్యే వ్యక్తి యీ విశాల విశ్వంలో ఎవ్వరూ లేరు. అందుకు తను కించిత్తు కూడా బాధపడలేదు. తను సంతోషింపజెయ్యాల్సిన వ్యక్తి తన తల్లి ఉంది. కనీసం యీ వృద్ధాప్యంలోనైనా ఆమెను సుఖపెటి తన ధర్మాన్ని నిర్వర్తించాలని ఉవ్విళ్ళూరాడు. అందు కాధారంగా తన బియ్యే చదువు సహాయకారిగా నిలుస్తుందనీ, తన కోర్కె నెరవేరుతుందనీ మురిసి పోయాడు.

కానీ, అది భ్రమగా రూపొందింది.

నిరుద్యోగిగా ఒక సంవత్సరం గడిపాడు. తనకు నచ్చి, తన కోర్కెల్ని సఫలం చేయగలిగే ఉద్యోగమేదీ లభించలేదు.

మానవుడి నిరీక్షణలో కాలం పరుగు మానదు. నిత్య జీవితావసరాల కోసం తను హైదరాబాదులో రోగుమాస్టా గిరిని ఆహ్వానించక తప్పలేదు. తల్లికోసం తన వ్యక్తిత్వాన్నీ, ఆశయాల్నీ కొంతవరకూ పడలించుకో గల్గినా తన హృదయం, విధి తమ కుటుంబంపై సలిపిన వికృత నాట్యాన్ని మరువలేకపోయింది.

ఆనాటినుండి ప్రతీకారం, స్వార్థం, ఈర్ష్యత తన హృదయకుహరాల్లో జనించాయి. ఎవరిమీదో ? ఎందుకో? తనకే తెలియదు.

ఈ లోకంలోని ప్రతి వ్యక్తిపై అసూయా ద్వేషాల్ని నింపుకున్నాడు. స్వార్థం, ఉన్నతి తన లక్ష్యాలయ్యాయి. వీటిని సాధించగలిగేదుకు ముఖ్యాయుధం డబ్బు... ఎలాగైనా దాన్ని దాసోహం చేసుకోవాలి.

లేని విలువల్నీ, అంతస్తునూ, ఆనందాన్నీ యివ్వగలిగేది యీ ప్రపంచంలో ఒక్కటే. అదే ధనం. తన కది బానిస కావాలి. తన దృష్టి అంతా ఒకే ఒక లక్ష్యసాధనపై కేంద్రీకరించాడు. 'దేనికైనా అదృష్టం కలిసిరావాలి' అనే సిద్ధాంతంపై తనకు నమ్మకంలేదు. ఆ అదృష్టాన్ని రెదుక్కుంటూ తనే బయల్దేరాడు.

అదృష్టం, అవకాశం కలసి వచ్చాయి. కాదు—తనే వాటిని సృష్టించుకొన్నాడు.

హైదరాబాదులో పెద్ద ధనికుడైన రమణారావుతో తనకు పరిచయం కలిగింది. ఆ పరిచయాన్ని సద్వినియోగ పరుచుకున్నాడు. తరచూ తనవాళింటికీ వెళ్ళేవాడు. అతడికి బంధువులుగానీ, ఆప్తులుగానీ ఎవరూ లేరు. ఉన్నదల్లా ఒకే ఒక కూతురు అనూరాధ. ఇరవై రెండు వసంతాలునిండినా అనూరాధ అవివాహితగానే ఉండటం తన కనుకూలించింది. అనుభవించి ఆనందించేందుకు అన్ని హంగులూ ఉన్నా ఎప్పుడూ నైరాశ్యంతో ఏదో బాధపడుతూన్నట్లు తోచే అనూరాధ తన నాకర్షించింది. ఆమె అందం తనను బంధించివేసేది. తను యిరువురి మధ్యా అనురాగం మొలకలెత్తి చిగురించింది.

కానీ, తనకా అనురాగం వెనుక మరేదో లక్ష్యం తళుక్కుమనేది. రమణారావుగారు ఏవిధంగానూ అభ్యంతర పరచలేదు. తన కూతురి సుఖాన్నే కాంక్షిస్తూ తమ అనురాధ జీవితాన్ని ముడిపేసాడు. తను అనూరాధ భర్తగా అంతటి సంపత్తికి ఏకైక నారసుడుగా స్థానాన్ని కనించగలిగాడు

తన లక్ష్యం తనూహించిన దానికన్నా సులభతరంగానే పరిష్కరింపబడింది.

ఇప్పటికి వివాహం జరిగి రెండు సంవత్సరాలైంది.

తన ఆశయాలూ కోరికలూ సఫలతకొచ్చాయి.

ఈ రెండు సంవత్సరాలుగా సుఖ శాంతుల

కాలవాలమైంది తన జీవితం. తన అంతస్తూ అర్హతలూ కలలో కూడా వూహించలేని స్థానాన్ని చేరుకున్నాయి.

తన భార్య అనూరాధకు తనంటే ఎనలేని ప్రేమానురాగాలు. తమ దాంపత్యం అన్యోన్యంగా, ఆనందంగా గడుస్తూంది.

అనూరాధ అందమైన నీలి కళ్లల్లో అప్పుడప్పుడూ అర్థంకాని భావ తరంగాలు క్షణకాలం మెరసి మాయమవుతాయి. తన నుండి దేన్నో దాస్తున్నట్లూ, ఏమో చెప్పాలని తహతహపడుతూ చెప్పలేని నిస్సహాయ స్థితిలో వూగినలాడే ఆ అంతర్యం మర్మమవటంలేదు. ఈ రెండు సంవత్సరాలుగా యీ సంఘటనలో మార్పు లేదు.

ప్రస్తుతం 'అనూ' నిండు గర్భవతి. రేపో మాపో ప్రసవించబోతోంది. ఈ సమయంలో తనక్కడుండటం యెంతైనా అవసరం. కానీ, బాల్యమిత్రుడూ, తన నెన్నో సమయాల్లో ఆదుకున్న రామం వివాహం తనకో విధంగా ముఖ్యమే."

మధు ఆలోచనా స్రవంతి కారు విజయవాడ సమీపించటంతో ఆగిపోయింది. బరువుగా నిట్టూర్చాడు.

కారును స్లో చేస్తూ సిటీలోకి ప్రవేశించాడు.

మధు విజయవాడ రాక పది సంవత్సరాలైంది. రామం, తనూ హైస్కూల్లో యిక్కడే చదివారు. తరువాత కాలేజీ చదువు 'విశాఖ' లో ముగించారు.

అడ్రసు ఉండటంవల్ల మధు గాంధీ నగరంలోని రామం భవంతిని సులభంగానే కనుక్కోగలిగాడు. సన్నాయి సంగీతం, ఫిల్ము దికార్డులమోతతో రకరకాల లైట్లకాంతిలో వెలుగుతూంది పెళ్లి పందిరి.

అంత పెద్ద అంబాసిడర్ కారును చూడగానే పిల్లలూ, కొందరు పెద్దలూ సమీపాని కొచ్చారు. పరస్పర పరిచయాలు అయ్యాక వాళ్లు మధును లోనికి తీసుకెళ్లారు.

లోపల తన గదిలో నున్న రామం మధు వచ్చిన వార్త వినటంతో ఇంచుమించూ పరుగెడుతూ వచ్చాడు.

"హల్లో మధూ! వెరీ గ్లాడ్! వెరీగ్లాడ్" అంటూ ఆప్యాయంగా మధును కౌగలించుకొన్నాడు.

నెమ్మదిగా రామం కౌగిలినుండి విడివడి—

"ఇదేమిట్రా ? కొంపదీసి....నన్నే పెళ్లికాకు రమకున్నావా ? ఏమిటం" టూ జోక్ విసిరాడు మధు. ఆమాటకందరూ కడుపుబ్బ నవ్వారు.

"పోరా ! నీ వెంతగా మారినా, నీ అవాకులూ, చవాకులూ వాగటం మాత్రం మారలే!" అంటూ రామం ఎత్తి పొడిచాడు.

"అబ్బో ! అప్పటికి అయ్యగారే మహా మారినట్టు ! ఇంతకూ నిన్నిలా మార్చిందెవ్వరా?" మధు ధోరణిలా సాగుతే తన పరువుకే భంగమని గ్రహించిన రామం మధు రెక్కపుచ్చుకొని తన గదిలోకి లాక్కువెళ్లాడు.

ఇద్దరూ గదిలోని ఖరీదైన సోఫాలపై ఆసీనులయ్యారు.

"ఏరా ! రామం. ఈమధ్య బొత్తిగా ఉత్తరాలు కూడా వ్రాయటం మరచావ్! నా పెళ్లికి నీవు రాలేకపోయినా....నీ పెళ్లికి నేను రావాల్సి వచ్చింది." అన్నాడు మధు.

"ఫరవాలేదురా ! నాలుగేళ్ల కోసారి యిలాగే కలుస్తూంటాంలే. కళ్లతో చూడలేకపోయినా, అప్పుడప్పుడూ నిన్ను ఉత్తరాల్లో చూస్తున్నాగా" అంటూ నవ్వాడు రామం.

అంతటితో కాఫీ వగైరాలు ముగించి మధును ఉదయం ముహూర్తం వరకూ రెస్టు తీసుకోమని గది చూపాడు రామం.

* * *

ఉదయం ఆరు గంటలకు పెళ్లి బ్యాండు మోత. నిద్రిస్తున్న మధుకు నేలా కొలుపు పాడింది.

నిద్రలేచి స్నానపానాదులు ముగించాడు మధు.

తొమ్మిది గంటలకే ముహూర్తం కాబట్టి అందరూ హడావిడిగా ఎవరి పనుల్లో వాళ్లుండిపోవటం జరిగింది. రామం మధుకు ఒకటీ రెండుసార్లు కనబడ్డాడు. తొమ్మిది గంటలకు మాంగల్యధారణ జరిగింది. మధు దంపతు లిద్దరికీ తులాభీస్సులతో విలువైన కానుకల్ని సమర్పించాడు.

రామాని కనువైన అర్థాంగే లభించిందని సంతోషాన్ని ప్రకటించాడు మధు. ఘనంగా విందు భోజనం అరగించాడు.

మధును రెండు మూడ్రోజు లక్కడే ఉండమన్నాడు రామం.

కానీ, మధు ఇంటివద్ద తన భార్య పరిస్థితి చెప్పి తనెలాగైనా మరునాటికి హైద్రాబాదు చేరాలనటంతో మరి బలవంత పరచలేకపోయాడు.

* * *

రాత్రి 8 గంటలకు మధు హైదరాబాదుకు తిరుగు ప్రయాణం పెట్టుకున్నాడు.

బయల్దేరబోతూ ప్రక్కనే ఉన్న రామంతో

మధు "అప్పుడప్పుడూ ఉత్తరాలు వ్రాస్తుర డవా'' అన్నాడు.

''అలాగే మధూ'' రామం జవాబు.

అంతలో మధు కేదో గుర్తుకొచ్చి రామం భుజం తట్టి—

''మనం విశాఖపట్నంలో తీయించుకొన్న ఫొటో కాపీ ఎక్కడో పారేసుకున్నావా ! మరోటి నీవద్ద ఉంటే యివ్వు'' అన్నాడు. నాదగ్గ రింకా రెండు కాపీ లుండాలి! ఒకటి పట్టుకెళ్ళవుగానీ రా! అలాగే నీకు మరి కొన్ని ఫొటోల్నీ చూపిస్తా'' నంటూ మధును ఒక గదిలోకి తీసుకెళ్ళాడు రామం.

పరిష్కారం

రామం గదిలో బీరువా తెరచి తమ ఫొటో కాపీల కోసం వెదుకసాగాడు.

మధు గది మధ్యలో నిలబడి గోడలకు వ్రేలాడుతున్న ఫొటోల్ని చూడసాగాడు. అతడి చూపు లాగ ఫొటోపై అలాగే నిలచిపొయ్యాయి. ఒక్క క్షణం. తన కళ్ళ నా ఫొటో నుండి మరల్చుకోవటం కష్ట మైంది మధుకు.

ఇంతలో రామం చేతిలో దొరికిన కాపీల్ని పట్టుకొని మధు ప్రక్కకెళ్లి నిలుచున్నాడు. మధు చూపులు గోడనున్న ఆ ఫొటో పైనే ఉండటాన్ని పరికించాడు.

''ఏరా ! ఆ ఫొటో నలా చూస్తున్నావ్? అతనొక పేరుమోసిన వేటగాడట. ఆ చేతిలో తుపాకీ చూడు ! అర్జునుడి బాణమైనా గురి తప్పవచ్చు గాని అతడి గురికి ఎదురు లేదట. పాపం! ఆ నిపుణతే అతన్నొక హంతకుడిగా నిరూపించింది...'' ఆపకుండా ఇంకా ఆ ఫొటోను గురించి వ్యాఖ్యానించ బోతూన్న రామం ''చాలు రామం ! చాలు ! ఇక చెప్పకు'' అంటూ దీర్ఘంగా నిట్టూర్చిన మధుకేసి సాశ్చర్యంగా చూస్తూ.....

''ఏరా ! అతడు నీకు తెలుసా ?'' అన్నాడు. ఆ ప్రశ్నతో తుళ్లిపడ్డ మధు ''ఆఁ.... తెలియదు'' అన్నాడు.

ఇరువురిమధ్యా ఒక క్షణం మౌనం నెలకొంది.

మవునాన్ని భంగపరుస్తూ మధు ''రామం....ఆ ఫొటోలోని వ్యక్తి గురించి సమగ్రంగా నీకు తెలిస్తే చెప్పు. వినాలని కుతూహలంగా ఉంది'' అనటంతో అతడి కోరికలోని ఆంతర్యాన్ని తెలుసుకోలేక రామం ''నీకు పరిచయంలేని వ్యక్తి గురించి అంతటి ఆకాంక్ష ఎందుకో నా కర్థమవటం లేదు. అయినా అతన్ని గురించి నాకు తెలిసిండి చాలా కొద్ది. మా నాన్నగారి స్నేహితుడు కాబట్టి వారి నడిగితే విపులంగా చెప్పగలరు. వెళ్దాంరా'' అంటూ మధుతో ఆ గదినుండి నిష్క్రమించాడు రామం.

* * *

రామం మధూ వసారాలో చెరో కుర్చీలో కూర్చున్నారు. వారి కెదురుగా పడక కుర్చీలో కూర్చొని రామం తండ్రి సూర్యనారాయణగారు మధు నుద్దేశిస్తూ ఆ ఫొటోలోని వ్యక్తి కథ చెప్పసాగారు.

''మధు బాబూ ! నీవు ఫొటోలో చూచిన

(47 వ పేజీ చూడండి)

కాల్గేట్ పర్ఫ్యూమ్డ్ కేస్టర్ హెయిర్ ఆయిల్ తో
మీ శిరోజముల
నిజసౌందర్యమును చూపించండి

ఎకానమీ సైజును కొని డబ్బు ఆదా చేసుకొనండి

అనేకాది కుటుంబములలోని సభ్యులు స్నానము చేసే సమయం కాల్గేట్ కేస్టర్ హెయిర్ ఆయిల్‌తో రోజూ మాడుకు మరియు శిరోజములకు సక్రమంగా మర్దన చేయుచున్నారు. తమ శిరోజాలు ఒత్తుగా, పొడుగుగా, నిగనిగలాడుతూ ఉండుటలో రహస్యం ఈ మర్దనేనని వారు కనుగొన్నారు. దీని ప్రత్యేకమైన పరిమళము మీకు మనోరంజకముగా వుంటుంది...కాల్గేట్ కేస్టర్ హెయిర్ ఆయిల్ శిరోజాలను పెంపొందించే విధము ఆహ్లాదకరంగా వుంటుంది !

దీని ఆహ్లాదకరమైన పరిమళము మీ కుటుంబములో అందరికీ చక్కగా సమ్మతుంది.

కాల్గేట్
పర్ఫ్యూమ్డ్ కేస్టర్ హెయిర్ ఆయిల్

ఇప్పుడు
కాల్గేట్ పర్ఫ్యూమ్డ్ కోకోనట్ హెయిర్ ఆయిల్
మూడు మనోరంజకమైన పరిమళములలో—రోజ్, లెవెండర్, జాస్మిన్—లభిస్తోంది.
మీ శిరోజాలను సొగసుగాను పరిమళవంతముగాను ఉంచును.

CCHO-G.S.T.81

ఆ వ్యక్తి నా ఆప్తమిత్రుడు. మీ వయసులో మేమెన్నో ఘనకార్యాలు చేసాం. నాకూ రాఘవేంద్రరావుగారికీ విచిత్రంగా పరిచయం కలిగింది. నాకు 16 యేళ్ల వయస్సునుండీ వేటాడ్డమంటే మహా సరదా! మే మిరువురం తొలిసారి ఒక అరణ్యంలో తారసపడ్డాము. వేటతో మొదలయిన మా పరిచయం పది సంత్సరాల క్రితం వరకూ గాఢ స్నేహంగా నిలిచుండేది. కానీ, ఒక దుస్సంఘటనలో అతనొక హంతకుడుగా రూపొంది నానుంచి దూరమయ్యాడు." ఒక సారి గంభీరంగా కంఠం సవరించుకొని తిరుగ ప్రారంభించారు సూర్యనారాయణ గారు.

"రాఘవేంద్రరావు ఒక ఉన్నత సంస్థానపు జమీందారీకి ఏకైక వారసుడు. తరగని సంపద, అంతస్తూ, అహంకారం,అభిజాత్యం—అతన్నో విశిష్ట వ్యక్తిగా మలచాయి. నలభై ఏళ్ల వయస్సు వరకూ అతడి జీవితం సుఖంగా గడిచింది. ఆ వయసులో అతడి భార్య మరణించింది.

అతడి ఏకైక సంతతి, పాతికేళ్లు కూడా నిండని రఘు ఒక్క రూపంలో తన్ప తండ్రికీ, కుమారుడికీ పోలికలే లేవు. రఘు ఒక కవీ, కళాకారుడూ. ఎప్పుడూ ఏవో చిత్రాలు గీస్తూ, పాటలు వ్రాస్తూ ప్రకృతి నారాధిస్తూ గడిపేవాడు. తండ్రికి రఘు తరహా నచ్చేదికాదు. తన రక్తాన్ని పంచుక పుట్టిన రఘులో అన్నీ తనకు విరుద్ధమైన భావాలే అతడికి గోచరించేవి. అతడిదో విచిత్ర వ్యక్తిత్వం. అతడొక నిర్ణయానికంటూ వస్తే దాన్ని మార్చటం విధాతకైనా అసంభవ మనిపించేది. అతడి నోట వెలువడే ప్రతి మాటకూ ఎంతో విలువ ఉండేది. వేదవాక్కులా జరిగిపోయేది. ఆ అహంకారం, ఆ విచిత్ర వ్యక్తిత్వమే అతడి పతనానికి దారితీసింది. అదెలా జరిగిందో విను—

రఘును తన అభిప్రాయాల కనుకూలంలంగా మలచుకోవాలని రాఘవేంద్రరావు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి.

అలాంటి రఘు విచిత్రంగా ఒక అందమైన అమ్మాయి ప్రేమలో పడ్డాడు. ఆ అమ్మాయి నెంత గాఢంగా ప్రేమించాడంటే ఆమె వినా తను జీవించలేననే స్థితి కొచ్చాడు. రాధ కూడా మనఃపూర్వకంగా అతడి కలాటి ప్రేమనే అందివ్వగలిగింది.

మానసికంగా, శారీరకంగా అతని

పరిష్కారం

(12 వ పేజీ తరువాయి)

కంకితమైంది రాధ. అతడిపై తన భావి బరువు బాధ్యతలన్నీ ఉంచింది.

ఆ ప్రేమ మైకంలో వారి భవిష్యత్తును గానీ, కనే కల లెంతమేర ఫలించగల అవకాశ ముందనిగానీ యోచించే విచక్షణాజ్ఞానాన్ని కోల్పోయారు.

రాధ రఘు అంతస్తుకూ, కులానికీ ఎన్నో మెట్లు వెనుకనున్న అభాగిని. 'నా' అని చెప్పుకోగలిగేవాళ్లెవరూ లేని పదహారు వసంతాలు నిండని అనాథ కన్య.

ఈ లోపాలే వారి జీవితాల్ని భగ్నం చేసాయి.

రాఘవేంద్రరావుగారి కనుచాటుగా జరిగిన యీ తతంగమంతా ఒకనా డతని చెవిని పడింది.

కొడుకును మందలించాడు. బెదిరించాడు. అవి ఫలించకపోగా రఘూ రాధల్ని- మరింత సన్నిహితుల్ని చేసాయి.

ఇది రాఘవేంద్రరావు సహించలేకపోయాడు. చేయవలసిన అన్ని ప్రయత్నాలూచేసాడు. వార్ని విడదీయలేకపోయాడు. అంతటితో అతడిలో వోర్పు నశించింది. ప్రేళ్లు నాటుకున్న అతనిలోని అహంకారం దెబ్బతింది. కొడుకుపై నున్న ప్రేమానురాగాలు సమసిపోయాయి. అతనిలోని రాక్షసత్వం వెలుగు జూడటంతో మానవత్వానికి స్థానం లేకపోయింది.

రఘు రాధను పెళ్లాడ్డం జరగదనీ, అలా జరుగకముందే తను రఘు శవాన్ని చూచేందుకైనా సంసిద్ధుడే కాని, ఆ వివాహము జరిపించి తన అంతస్తునూ, వంశ గౌరవాన్నీ నిర్మూలించుకోలేననీ నిష్కర్షగా నొక్కి చెప్పాడు. కానీ, రఘు అతడి నిర్ణయంలోని పటుత్వాన్నర్థం చేసుకోలేకపోయాడు.

ఒక దుర్ముహూర్తాన జరగరాని సంఘటనే జరిగింది. ఆరోజు రఘు ధైర్యంగా తండ్రితో తన నిర్ణయాన్ని తెలిపాడు. ఆరోజే తనూ, రాధ వివాహం చేసికోబోతున్నట్లూ. క్షమించి సహృదయంతో ఆశీర్వదిస్తే సంతోషిస్తానని, లేక ఆగ్రహించి ఆటంకపరచినా, తన నిర్ణయం మారదనీ, వివాహం ఆగదనీ తండ్రితో చెప్పాడు.

రఘు ఈ నిశ్చయం....రాఘవేంద్రరావు హృదయంలో రగులుతున్న అగ్నిలో ఆజ్యాన్ని చిలికింది. ఫలితంగా 'తన నిర్ణయమూ మారదనీ, అలా జరుగుతే పరిణామా లెలా ఉన్నా తన కఠోర నిశ్చయాన్నమలు జరుపుతాననీ బెదరించ జూచాడు. ఇలా ఆ తండ్రీ కొడుకులు... ఉద్రేకాలు... హద్దులు దాటటంతో పరస్పర బాంధవ్యాన్నీ, మమతనూ

పరిష్కారం

వలకు నెట్టి బద్ధ విరోధుల్లా వాదనకు గారు.

'మరణానైనా నవ్వుతూ స్వీకరిస్తాను 'ని రాధను వదులుకోలే' నన్నాడు రఘు.

తండ్రి ఆగ్రహాన్ని...దరిదాటిన ఉద్రే న్ని ఇంకా రెచ్చగొడుతూ తండ్రి చేతికి వాల్వరు నందించాడు.

తన నిర్ణయమో, తండ్రి నిర్ణయమో క్షణంలో తేలిపోవాలని పట్టుబట్టాడు. కొడుకలా రెచ్చగొట్టటంలో రాఘు ంద్రరావు మనసూ, మస్తిష్కమూ అలసి ుద్దుబారాయి.

కోపంతో వూగిసలాడే శరీరం మంటల్ని దజల్లింది. అతడి చేయి బిగుసుకుంది. రివా ్వరు మంటల్ని వెల్లిగ్రక్కింది. ఒకే ఒక ండు సూటిగా రఘు గుండెల్ని దూసు ంటూ వెళ్లింది. అప్పుడు గానీ అతడు తవ్యావస్థ లోకి రాలేకపోయాడు.

"పైశాచికంగా—ఒక మృగం రెచ్చగొడితే న్ని వేటాడి కాల్చే వేటగాడి భావనలోనే న్న కుమారుడ్నే బలి తీసుకున్నాడు." అంటూ ంటూ చెప్పటం ఆపి, సూర్యనారాయణ గారు మధు ముఖంలోకి దీర్ఘంగా చూడ సాగారు.

మధు కళ్లు శూన్యంలో దేన్నో వేతు కుతూ అగ్నిగోళాల్లా ప్రజ్వరిల్లుతున్నాయి. ఒక నిమిషం...మవునం... అతన్ని జాగృతుణ్ణి చేసింది.

సూర్యనారాయణగారు మరేమీ చెప్ప కుండా తనవైపే చూస్తూండటంతో తనను తాను సమ్మాళించుకొని.....

"ఆ తరువాత ఏం జరిగిందండి?" అంటూ ప్రశ్నించాడు.

"ఏం జరుగుతుంది బాబూ! జరగవలసిందే సిందే జరిగింది. అతడొక హంతకుడుగా న్యాయస్థానంలో తలవంచి నిలచాడు. న్యాయస్థానం హత్యాపరిస్థితుల్నర్థం చేసుకొని కనికరించి ఏడు సంవత్సరాల కఠినశిక్ష విధించింది. కానీ, ఆ క్షణంనుండే అత డిలో పరివర్తన కలిగింది. తిరుగ మానవత్వం వెలుగు జూచింది. తన ఘోర తప్పిదాన్ని తెలుసుకొన్నాడు. చేజేతులా తనను తనే శిక్షించుకొన్నాడు. రఘు మరణం అతడి హృదయపీఠంపై గాఢముద్ర వేసింది. తన తప్పుకు నిష్కృతిగా జైలుకు వెళ్లేం దుకు ముందే రాధను స్వీకరించాడు. కోడ లిగా కాదు. తన కూతురిగా. తన సర్వ స్వంగా స్వీకరించాడు.

రాధ కూడా బలంగా తగిలిన ఆ అఘాతా న్నుండి కోలుకోలేక పోయింది. జీవంలేని శిల్పంలా పెద్దల ప్రోద్బలంతో అతడి కోరికను నిరాకరించలేకపోయింది. ఏడు సంవత్సరాల జైలుశిక్ష ముగిసిన తరువాత రాఘవేంద్రరావు విజయవాడ సమీపంలో నున్న తన ఆస్తిలో సగం విక్రయించి రాధతో కూడా హైదరాబాదు వెళ్లి పోయాడు."

దీర్ఘంగా నిట్టూరుస్తూ ఆ విషాదగాథ ముగించారు సూర్యనారాయణగారు.

అంతవరకూ విన్న మధు కుర్చీనుండి లేచి నిలుచున్నాడు. అతడి కళ్లిప్పుడు మరింత ఎరుపెక్కాయి.

భారంగా అడుగులేస్తూ రెండు నిమి షాలు పచార్లు చేశాడు. అతని వింత ప్రవర్తన అర్థంచేసుకోలేక తండ్రీ కొడుకు లలా చూస్తుండిపోయారు.

* * *

అర్ధరాత్రి—

విజయవాడ సరిహద్దుల్ని దాటి హైదరా బాద్ రోడెక్కింది మధు అంబాసిడర్. అరవైమైళ్ల వేగంతో మెత్తగా తారు రోడ్డుపై పరుగులిడుతున్నాయి కారు చక్రాలు.

అంతకు మించిన వేగంతో పరుగెడు తూంది కారులో మధు మస్తిష్కంలోని యోచనా స్రవంతి.

విజయవాడ తన ప్రయాణం యిలాంటి పరిణామాన్ని సృష్టిస్తు ందని మధు వూహించ లేదు.

"అతను.... అతను .... ఆ ఫోటోలోని వ్యక్తి .... తన .... మామగారు."

అబ్బా! నమ్మలేని కఠిన సత్యం. ఫోటో పడేళ్లనాటిదైనా తను గుర్తించటంలో పొరబడలేదు...!

అవే కళ్లూ...! అదే గంభీరత్వం...! ఫోటోలో...చేతిలో... తుపాకి ... యిప్పుడు అవే చేతుల్లో ... లక్షల వ్యాపారం...! అంతే తేడా...! తన అనూరాధ...హుం ... అనూరాధ కాదు ... 'రాధ' ...! రఘు, ప్రేయసి...

"అరువని ముందే చెప్పలేదెందుకు?... మిగతా గడ్డం నే చెయ్యను పో!!

'రాధ'...! సహించలేనిమోసం...! విధి తనకు ఘంచి గుణపాఠాన్నే నేర్పింది ... తన ఆశయాలూ...ఆంతర్యాలూ ... తగిన ప్రతి ఫలాన్నే పొందాయి ... ! ఇక ఆలోచించ లేకపోయాడు మధు...!

తను ప్రతీకారం తీర్చుకోవాలి. ఈ మోసానికి సరైన ప్రతిఫలాన్నే వాళ్ళూ పొందాలి.

ఉద్రేకంతో ఆక్సిలేటర్‌ను మరింత బలంగా త్రొక్కాడు. కారు గాలిలో తేలి పోతూంది. అపుడపుడే బయట గాలీ, వానా విజృంభిస్తున్నాయి.

ఎదురుగా వేగంగా తూలుతూ వస్తున్న ఒక లారీ !

* * *

మర్నాడు హైద్రాబాదులోని రమణా రావుకు ఒక రిజిష్టర్డ్ కవరూ, ఒక టెలిగ్రామూ గంట తేడాలో అందాయి.

రిజిష్టర్డు కవరు విప్పాడు. అందులో కొన్ని పత్రాలూ, ఒక ఉత్తరమూ ఉన్నాయి.

ఉత్తరాన్ని విప్పాడు. అందులో .....

చిరంజీవి రమణకు....

తమ్ముడూ !

నిన్నిలా పిలవగలిగే వ్యక్తంటూ ఒకడున్నాడాని సందేహిస్తున్నావు కదూ! ఉన్నాడు తమ్ముడూ. ఆ నిర్భాగ్యుణ్ణి నేనే. అర్థంలేని మూఢవిశ్వాసాలతో ఆ రహస్యాన్నింతకాలం దాచాను. మన మాతృ మూర్తులు వేరు వేరైనా జన్మకారకుడైన తండ్రి ఒక్కడే. ఈ సత్యం నీకూ తెలుసు. కానీ, నే నెవరో నీకు తెలియకుండా నేనే జాగ్రత్తపడ్డాను.

ఈ కఠోర సత్యాన్ని తెలిసీ తెలియనట్లుగా నీతో ఏ సంబంధ బాంధవ్యాలు లేక యీ రహస్యాన్ని నలభై దీర్ఘ సంవత్సరాలుగా నాలో దాచుకున్నాను. లోకానికీ, సంఘానికీ వెరచి నేనలా చేయలేదు. అదేదో అర్థంగాని బలహీనత నన్నలా చేసింది. నీకు నే నెవరో తెలియకపోయినా నిన్ను గురించీ, నీ ప్రతి కదలిక గురించీ నేను తెలుసుకుంటూనే ఉన్నాను. నా జీవితంలో ఒక్కో సంఘటనా, ఒక్కో మలుపూ విచిత్ర పరిణామాల్ని సృష్టించాయి. జీవిత సారాన్ని మథించి నే తెలిసికొన్న సత్యమొక్కటే! "విధి చేతిలో మానవులు కీలుబొమ్మలు."

నా కిప్పుడే బాధా బాధ్యతా లేవు. నాకీ ప్రపంచంలో ఇరువురే ఆత్మీయులున్నారు. మొదటి వ్యక్తివి నువ్వు. ఇక రెండవ వ్యక్తి రాధ. నా జీవితగమనాన్నే మళ్ళించి శాసించగలిగిన దైవస్వరూపిణి 'రాధ'. నీకు జరిగిన అన్యాయం లాటిది 'రాధ'. జీవితంతో జరుగకుండా ఆపాలని చేసిన నా ప్రయత్నం విషపరిణామాలకు దారితీసింది. నాచేత ఘోర శిక్ష విధించబడి పరితపిస్తూన్న అభాగిని.తనజీవితాన్నే నాకై, నా శ్రేయస్సుకై వినియోగిస్తున్న త్యాగమయి. కన్న కూతురు కన్నా మిన్నయైన స్థానాన్ని హృదయంలో సంపాదించుకున్న దేవత.

అంతే తమ్ముడూ! అంతే ! రాధ గురించి అంతకన్నా ఎక్కువగా తెల్పలేను.

ఈ ఉత్తరం వెంట నీకు రావలసిన వాటాకు సరిపోయే ఆస్తిని వ్రాసిచ్చి విల్లును పంపుతున్నాను.

నీ కూతురు....చిరంజీవి ఆరోగ్యం కొద్ది కొద్దిగా కోలుకున్నట్లుగా రెండు సంవత్సరాల క్రితం తెలిసింది. ఇక్కడ పేరు మోసిన సైక్రటిక్ స్పెషలిస్టు లున్నారు. మానసిక వ్యాధులను కుదర్చటంలో చాలా పేరు ప్రఖ్యాతుల్ని సంపాదించిన నాకు తెలిసిన డాక్టర్లున్నారు. వీలవుతే మద్రాసుకు పిల్చుకురా ! అలాగే యీ అన్నయ్యను చూడాలనిపిస్తే క్రింది అడ్రసుకు వచ్చేది.

ఇట్లు,

శుభాశీస్సులతో, నీ అన్నయ్య,

రాఘవేంద్రరావు.

రాధాభవన్, సాండీబజార్, మద్రాసు.

—అని ఉంది. ఉత్తరాన్ని చదివిన రమణారావు వదనంలో వో చిరునవ్వు వెలిసింది.

అతడి కళ్లనుండి రెండు ఆనందాశ్రువులు రాలి ఉత్తరంపై పడ్డాయి. గత స్మృతులు జప్తికొచ్చాయి.

మరో గంటకు రమణారావుకు ఒక టెలిగ్రామందింది. అందులో ....

"మీ అల్లుడు 'మధు' కారు ప్రమాదంలో మరణించారు. వెంటనే బయల్దేరి రండి" అని ఉంది.

"మధూ!" అంటూ చావుకేక పెట్టాడు రమణారావు.

"అమ్మా ! అనూరాధా !" అంటూ కుప్పలా కూలిపోయాడు. టెలిగ్రాము చేతి నుండి జారి గాలికి రెపరెపలాడుతూ నేల వ్రాలింది. ●

'ఇంత చిన్నగోడకి ఇన్ని రోజులు తీసుకుంటున్నావేం?'
'ఇదేంపని అనుకున్నారు బాబయ్యా ఇది తాపీ పని.'